# జూ॥ కళాశాలల అధ్యాపకులకు పురస్కారాలు

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకుల్లో కొందరిని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు వరించాయి. వీరిలో ప్రధానాచార్యులు కూడా ఉన్నారు. ఎం.రమణమూర్తి (ప్రధానాచార్యులు, వీరఘట్టం, శ్రీకాకుళం), ఇ.రామమోహన్ (ఎస్ఆర్జే ఎయిడెడ్ జూనియర్ కళాశాల, గరివిడి, విజయనగరం), టి.స్వర్ణలత (ప్రధానాచార్యులు, దేవరపల్లి, విశాఖపట్టణం), ఎస్వీవీ సత్యనారాయణరెడ్డి (వేలంగి, తూర్పుగోదావరి), జి.హరిప్రసాద్ (వీఈసీ ఎయిడెడ్ జూనియర్ కళాశాల, వీరావాసరం, పశ్చిమ గోదావరి), ఎస్.మహబాషా (డాక్టర్ జకీర్ హుసేన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల, కృష్ణా), పి.సుధాకరరావు (ప్రధానాచార్యులు, ప్రభుత్వ వృత్తి విద్య కళాశాల, గుంటూరు), బి.సుందరరావు (డీఎన్ఎం జూనియర్ కళాశాల, ఇంకొల్లు, ప్రకాశం), ఎ.భారతి (ప్రభుత్వ జూనియర్ (బాలికల) కళాశాల, నెల్లూరు), డాక్టర్ ఎ.సూర్యనారాయణ (న్యూటౌన్, అనంతపురం), డాక్టర్ బి. గోపాల్‌రెడ్డి (సదుం, చిత్తూరు), డాక్టర్ ఎం.వి.విజయ్‌కుమార్ (కడప), డి. హేయగ్రీవచార్యులు (నేషనల్ జూనియర్ కళాశాల, నంద్యాల, కర్నూలు) ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన వారిలో ఉన్నారని బుధవారం వెలువడిన అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.